క్లుప్తంగా

ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

చిలుకూరు: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని సీపీఐ రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్‌ అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన చిలుకూరు గ్రామానికి చెందిన కైలాసం వెంకటేశ్వర్లు, మండవ ఉపేందర్‌లను ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా , మండల కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి



బీజేపీ నాయకులను అభ్యర్థిస్తున్న రామకృష్ణ యాదవ్‌

మునగాల: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్‌ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు భద్రంరాజు కృష్ణప్రసాద్‌, వేముల వీరబాబు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దాసరి మధుసూదన్‌ను కలసి అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ యూత్‌ నాయకులు పోలదాసు వినయ్‌, తన్నీరు అఖిల్‌, తుమ్మల బన్నీ, దాసరి నందకిశోర్‌, నరేందర్‌, నరేష్‌, రాజు పాల్గొన్నారు.

చిలుకూరులో ఉచిత మెగా వైద్య శిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్‌, వైద్యశాల చైర్మన్‌ రాంబాబు

చిలుకూరు: కోదాడ పట్టణానికి చెందిన అరుణ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం చిలుకూరు జిల్లా పరిషత్‌ పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్‌ కొడారు బాబు, రైతు సమన్వ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు ప్రారంభించారు. వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో 400మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యశాల చైర్మన్‌ కొండా రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కోదాడ: పట్టణ పరిధిలోని సాయి వికాస్‌ డిగ్రీ కళాశాలలో 2012–15 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదివిన విద్యార్థుల సమావేశం ఆదివారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన విద్యార్థులు నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్‌ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్‌ఎస్‌.రావ, శ్రీనివాస్‌, నాగయ్య తదితరులు హాజరయ్యారు.

ఉత్తమ అధ్యాపకుడికి సన్మానం



రఫీని సన్మానిస్తున్న రెడ్‌ క్రాస్‌ సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్‌ : కోదాడ కేఆర్‌ఆర్‌ కళాశాలలో రాజనీతి శాస్త్ర ఒప్పంద అధ్యాపకుడిగా పని చేస్తున్న హుజూర్‌నగర్‌కు చెందిన ఎస్‌ఎమ్‌ రఫీకి ఉత్తమ అధ్యాపక అవార్డు లభించింది. హైదరాబాద్‌లో శనివారం రాత్రి రెడ్‌ క్రాస్‌ సొసైటీ అధ్యక్షుడు మామిడి భీమ్‌రెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేరేళ్ల మల్యాద్రి, వనిత మహావిద్యాలయ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ డి శోభారాణిలు ఆయనకు అవార్డు అందజేశారు.

‘గృహలక్ష్మి’ యోగం ఎవరికో..

- నియోజకవర్గానికి 3వేల ఇళ్లేనని ప్రభుత్వం ప్రకటన
- పాలకవీడు మండలంలో 1689 దరఖాస్తుదారులు
- 1270 మందిని అర్హులుగా గుర్తించిన అధికారులు
- మొదటి విడతలో గూడు దక్కుతుందో లేదోనని పేదల్లో ఆందోళన



నాగిరెడ్డిగూడెంలో విచారణ జరుపుతున్న అధికారిణి (ఫైల్‌)

పాలకవీడు: సొంత స్థలాలు ఉన్న పేదలు పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షల ఆర్థికసాయాన్ని మూడుదశల్లో అందించనుంది. ఎస్సీ 20శాతం, ఎస్టీ 10శాతం, బీసీ, మైనార్టీ 50శాతం, దివ్యాంగులు 5శాతం, జనరల్‌ కోటాలో 15శాతం చొప్పున ప్రభుత్వం ఇళ్లను కేటాయిస్తుంది. ఇప్పటికే పంచాయతీరాజ్‌, రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించారు.

దరఖాస్తుదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

మండలంలో గ్రామాల వారీగా రెవెన్యూ, పంచాయతీరాజ్‌ అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వీటిపై గత ఆగస్టు నెలలో ఇంటింటికీ వెళ్లి విచారణ చేపట్టారు. వచ్చిన మొత్తం 1689 దరఖాస్తులను పరిశీలన జరిపిన అధికారులు 419 దరఖాస్తులను తిరస్కరించి 1270 మంది అర్హులుగా గుర్తించి ఆన్‌లైన్‌ చేశారు. కలెక్టర్‌ నుంచి ఆదేశాలు రాగానే అర్హులకు విడతల వారీగా ఇల్లు మంజూరు చేయనున్నారు. విచారణ సమయంలో సొంత స్థలం ఉన్నప్పటికీ ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండడం, ఆధార్‌, రేషన్‌కార్డులు లేకపోవడం, కొందరు ఇళ్లు పాతబడ్డాయని, కొందరివి స్లాబ్‌ ఇండ్లు కావడం వంటి తదితర సమస్యలతో 419 దరఖాస్తులను తిరస్కరించారు. నియోజకవర్గానికి మూడువేల ఇళ్లు మంజూరు కాగా పాలకవీడు మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండలానికి ఎన్ని ఇండ్లు కేటాయిస్తారో తెలియక పోవడంతో పేద ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అధికారులు తెలుపుతున్నప్పటికీ లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది.

ఇబ్బందులు పడుతున్నాం



మాకు ఉన్న పూరి గుడిసె కూలిపోయే స్థితిలో ఉంది. వర్షంవస్తే కురుస్తుంది. చాలా అవస్థలు పడుతున్నాం. ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్నాం. గుడిసె ఉన్న స్థలంలో ప్రభుత్వం అందించే డబ్బుతో ఇల్లు నిర్మించుకోవాలని ఎదురుచూస్తున్నాం. అర్హుల జాబితాలో మా పేరు ఉందో లేదో తెలియదు.

– మామిళ్ల లక్ష్మమ్మ, జాన్‌పహాడ్‌ గ్రామం

లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌ చేస్తున్నాం

గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌ చేస్తున్నాం. మండలంలో 1270 మంది అర్హులుగా గుర్తించాం. వీరి వివరాలు ఇప్పటికే ఆన్‌లైన్‌ చేశాం. ప్రభుత్వం ప్రకటించే మొతటి విడత జాబితాలో ఎంతమందికి ఇల్లు మంజూరు అవుతాయో చూడాలి.

– శ్రీదేవి, తహసీల్దార్‌, పాలకవీడు మండలం

క్రీడలకు బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం ప్రాధాన్యం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌

కోదాడ: తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ పేర్కొన్నారు. ఆదివారం కోదాడ కేఆర్‌ఆర్‌ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిత్యం పనులతో ఉండే ఉద్యోగులు ఇలాంటి క్రీడల నిర్వహణ ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీంషరీఫ్‌, కొత్తపల్లి సురేష్‌, సిద్దింఖీ, దుర్గయ్య, చందా శ్రీనివాసరావు, బడుగుల సైదులు, తీగల నరేష్‌, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఖాజా, సురేష్‌, అంకిరెడ్డి, జబ్బార్‌ పాల్గొన్నారు.

జగన్నాథం మృతి బాధాకరం

నడిగూడెం : తెల్లబెల్లి గ్రామానికి చెందిన దేవబత్తిని జగన్నాథం (85) అకాలమృతి బాధాకరం అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కోదాడ నియోజకవర్గం బీఆర్‌ఎస్‌ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి కూడా నివాళులర్పించారు. ఆయన వెంట మండల బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, నాయకులు దేవబత్తిని సురేష్‌ ప్రసాద్‌, ఎం.డి.జలీల్‌ ఉన్నారు.

కొనసాగుతున్న వార్షికోత్సవాలు

కోదాడరూరల్‌ : మండల పరిధిలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట బాలఉగ్ర నారసింహ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజైన ఆదివారం స్వామివారికి హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనకు ఆలయం వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం లేదంటూ శనివారం ఆందోళన చేసిన నాగమణి స్వామి వారికి మొదటగా భోనంతో పాటు పసుపు కుంకుమాలతో వచ్చి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇనుపకుతికెల లక్ష్మీనర్సింహ మూర్తిశర్మ, కమిటీ సభ్యులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గ్రామ పంచాయతీ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : సీఎం కేసీఆర్‌ పాలనలోనే గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం చింతలపాలెం మండలం గుడిమల్కాపురంలో నూతన గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చాకలి ఐలమ్మ వర్ధంతతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తర్వాత సీఎస్‌ఐ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌ పెరుగు పద్మావతి సుబ్బారావు, వైస్‌ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సీహెచ్‌ సైదిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్‌ రంగాచారి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతలపాలెం మండలంలోని వజినేపల్లిలో ఏర్పాటు చేసిన 30 అడుగుల భారీ హనుమాన్‌ విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ, ప్రారంభోత్సవం ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హనుమత్‌ సేవలో పాల్గొన్నారు. అనంతరం దొండపాడులో ముత్యాలమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమాలలో ఎంపీపీ కె వెంకటరెడ్డి, ఎంపీటీసీ సైదిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ

గరిడేపల్లి : తల్లీబిడ్డల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని హుజూర్‌నగర్‌ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఎంపీటీసీ కడియం స్వప్నవెంకట్‌రెడ్డి, వాసవీక్లబ్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలో మాత శిశు మరణాలు చాల వరకు తగ్గాయన్నారు. ప్రసవించిన తల్లి, బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చేందుకు అంబులెన్స్‌ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులకు నెలవారీ పరీక్షలను కూడా నిర్వహిస్తుందన్నారు. వాసవీక్లబ్‌ సేవలు అభినందనీయమన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషిచేయాలి



మునగాలలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్‌లో..

మునగాల: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం వినోద్‌, దేవరం శ్యాంసుందర్‌రెడ్డి, బత్తిని ఉమాశంకర్‌, షేక్‌ సైదా, రావులపెంట వెంకన్న, నిడిగొండ శంభయ్య, కోదాటి రామచంద్రు, నెమ్మాది ముత్తయ్య, అలుగూరి గిరిబాబు, ముదిరెడ్డి లింగారెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్‌, నాయకులు ముసుకు వీరస్వామి, కొరట్ల ప్రసాద్‌, వీరయ్య, నాగార్జున్‌, రవి, సతీష్‌, నగేష్‌, సైదులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని పెదవీడులో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక రిజర్వేషన్‌ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి సైదులు, సర్పంచ్‌ బీబీ కుతుబ్‌, ఎంపీటీసీ కుందూరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని వేపలసింగారంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను సర్పంచ్‌ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చడపంగు వెంకటేశ్వర్లు, కదిర వెంకటరెడ్డి.పెద్దరపు శంకర్‌, మంగయ్య, ఉలెందుల వెంకటేశ్వర్లు, వీరయ్య, కొండలు, శ్రీను, లక్కెటు, బ్రహ్మం పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ప్రధాన కూడలిలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ నాగండ్ల శ్రీధర్‌ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆకారపు వెంకటేశ్వర్లు, ధనుంజయనాయుడు, చిలకరాజు శ్రీను, నగేష్‌, రాములు, యాదగిరి, శివ, సుబ్బు గౌడ్‌, హరిబాబు, వెంకట్‌, తిరుపతమ్మ, గణేష్‌, నాగయ్య, శ్రీను, నవీన్‌, రాంమ్మూర్తి, శ్రీనివాస్‌రావు, కోటి నాయక్‌, రాపోలు నవీన్‌, సతీష్‌రెడ్డి, రామస్వామి, ఉపేందర్‌, నర్సింహారావు, నాగార్జున, వెంకన్న, గురువయ్య తదితరులున్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

కోదాడ: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జీ పిల్లుట్ల శ్రీనివాస్‌ కోరారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతిని పురష్కరించుకొని కోదాడలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దశరథ, ఏసుబాబు, జ్యోతి, శ్రావణ్‌కుమార్‌, కృష్ణ ,వీరస్వామి, మన్మథుడు, ఉపేంధర్‌గౌడ్‌, గోపాలస్వామి, యల్లారావు, షేక్‌ అజార్‌ బాబా,సురేష్‌, పవన్‌, వీరబాబు, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెంలో..



మఠంపల్లిలో..



నేరేడుచర్లలో ..

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకవర్గాలు



మునగాలలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మునగాల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకట్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని గణపవరం క్రాస్‌రోడ్డులో సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్‌, రైతుసంఘం జిల్లా నాయకులు షేక్‌ సైదా, రావులపెంట వెంకన్న, శంబయ్య, బత్తిని ఉమాశంకర్‌, కోదాటి రామకృష్ణ పాల్గొన్నారు.

రజకులకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి



నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : రజకులకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌ కోరారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ పార్టీ రాష్ట్రంలో రజకులకు ఐదు అసెంబ్లీ స్థానాలలో పోటీ చేసే అవకాశం కల్పించాలన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌కు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేశగాని సాంబశివగౌడ్‌, బూరుగడ్డ సర్పంచ్‌ షేక్‌ సలీమారంజాన్‌ బీఆర్‌ఎస్‌ పార్టీ నాయకులు గూడెపు వినోద్‌, గూడెపు పిచ్చయ్య, అలీపాషా, గురవయ్య, వీరస్వామి, సాంబశివరావు తదితరులు ఉన్నారు.

వాసవీక్లబ్‌ సేవలు అభినందనీయం



స్వాగత బోర్డు ఏర్పాటులో పాల్గొన్న గాయత్రి, తదితరులు

మునగాల(కోదాడ): మునగాల మండలంలో వాసవీక్లబ్‌ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని ఆ క్లబ్‌ జాతీయ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి అన్నారు. వాసవీక్లబ్‌ సద్భావన పర్యటనలో భాగంగా ఆదివారం మునగాల మండలంలో ఆమె పర్యటించారు. ఇందులో భాగంగా మండల పరిధిలో స్వాగత బోర్డులు, సిమెంట్‌ బెంచీల ఏర్పాటు, గోసేవ, ఆలయంలో పూజలు, వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాలకు క్లబ్‌ సేవలు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్‌ వంగవేటి వెంకటగురుమూర్తి, వంగవేటి శ్రీలక్ష్మి, వీరెల్లి సతీష్‌కుమార్‌, వాసవీక్లబ్‌ ఇంటర్నేషనల్‌ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌ పోలిశెట్టి నవీన్‌కుమార్‌, వాసా శ్రీనివాస్‌, వంగవేటి లోకేష్‌, కాపర్తి మణికంఠకుమార్‌, చక్కా కిశోర్‌, వనిత తోట రమాదేవి,అర్వపల్లి పద్మ, దేవరశెట్టి శ్వేత, అర్వపల్లి రామారావు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే బీజేపీ భూస్థాపితమే

కోదాడరూరల్‌ : వచ్చే పార్లమెంట్‌ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించకపోతే బీజేపీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ ఏపూరి రాజు మాదిగ హెచ్చరించారు. పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ స్థానిక తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. అధికారంలో వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ హామీ ఇచ్చి తొమిదిన్నర నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో ఒగ్గు ఏసోబు, ఏపూరి సత్యరాజుమాదిగ, కొండ సూర్యం, తోళ్ల సురేష్‌, కళ్యాణ్‌, క్రాంతి, లక్ష్మీనారాయణ, సాయి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

❖ విశ్వకర్మ యజ్ఞమహోత్సవ కమిటీ ఎన్నిక

కోదాడరూరల్‌ : కోదాడ విశ్వకర్మ యజ్ఞమహోత్సవ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సంయుక్త అధ్యక్షులుగా చెన్నమల్లు నర్సింహాచారి, రేవూరి వెంకటాచారిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గొల్లపల్లి అనిల్‌, వెలిశాల రాణాప్రతాప్‌, రేవూరి సత్యనారాయణచారి, ఉద్దోజు కృష్ణ, సాయి, పుల్లయ్య, హనుమాచారి, ప్రకాష్‌ ఉన్నారు.

❖ బీజేపీ టికెట్‌ కోసం దరఖాస్తు

కోదాడరూరల్‌ : కోదాడ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్‌ కోసం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సంకినేని అనుచరుడు కన్నెబోయిన రాముయాదవ్‌ ఆదివారం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ అవకాశం ఇస్తే కోదాడ నుంచి బరిలో ఉంటానని ఆయన తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, శర్మ, సోమయ్య, రాములు, ఝాన్సీ, సురేష్‌, అంజయ్య ఉన్నారు.

❖ ఎమ్మెల్యే టికెట్‌కు..

మఠంపల్లి : బీజేపీ నుంచి హుజూర్‌నగర్‌ టికెట్‌ తనకు కేటాయించాలని కోరుతూ మఠంపల్లి మండలం గుర్రంబోడు తండాకు చెందిన హైకోర్టు న్యాయవాది బాలాజీనాయక్‌ ఆదివారం దరఖాస్తు చేశారు. పార్టీ అధిష్టానం తనకు అవకాశం కల్పించాలని కోరారు.

❖ మొక్కులు తీర్చుకున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

చిలుకూరు: కోదాడ బీఆర్‌ఎస్‌ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లం మల్లయ్య యాదవ్‌ను ప్రకటించిన సందర్భంగా ఆదివారం అ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ పార్టీ అభ్యర్థిగా మల్లయ్య యాదవ్‌ రెండో సారి గెలవడం ఖాయం అని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌ అలసకాని జనార్దన్‌, నాయకులు షేక్‌ పాషా, అమరగాని లింగరాజు, నర్సయ్య, చేపూరి వీరబాబు, రఫీ, వెంకటి, ఓబులు, నర్సయ్య, రాజు, రాంబాబు, ప్రసాద్‌ పాల్గొన్నారు.

❖ రాజ్యాధికారం కోసం ఏకం కావాలి

నేరేడుచర్ల : బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం ఏకం కావాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్‌కుమార్‌ అన్నారు. ఆదివారం నేరేడుచర్లలో వివిధ పార్టీల నుంచి బీఎస్పీలో చేరిన వారికి కండువాలు కప్పి మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఉపేందర్‌, నర్సింహారావు, రామస్వామి, సతీష్‌రెడ్డి, నాగార్జున, వెంకటేశ్వర్లు, నవీన్‌కుమార్‌, వీరాంజనేయులు, వెంకన్న యాదవ్‌, ఉపేందర్‌ యాదవ్‌, గురువయ్య, నగేష్‌ తదితరులున్నారు.

❖ యాదవులకు పెద్దపీట

హుజూర్‌నగర్‌రూరల్‌ : బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం యాదవ కులస్తులకు పెద్దపీట వేసిందని సర్పంచ్‌ కీత జయమ్మధనమూర్తి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కరక్కాయలగూడెంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్‌ శ్రీనివాసరెడ్డితో కలిసి 14 గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ చింతకుంట్ల కల్పనలక్ష్మీనారాయణ, కీత కృష్ణమోహన్‌, యాదవ సంఘం చైర్మన్‌ మధు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో ముత్యాలమ్మ జాతర ప్రారంభం



హుజూర్‌నగర్‌ : ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తుల కోలాహలం



హుజూర్‌నగర్‌ : ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్‌ : హుజూర్‌నగర్‌లో మూడు రోజుల పాటు సాగే ముత్యాలమ్మ జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్ద ముత్యాలమ్మ అమ్మవారిని ఆలయ పూజారులు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయంలో బారులదీరారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు. భక్తులు మేకలు, కోళ్లను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు

ముత్యాలమ్మ తల్లి దీవెనలు నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో ప్రారంభమైన ముత్యాలమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయన వెంట వైస్‌ చైర్మన్‌ జక్కుల నాగేశ్వరరావు, టీఆర్‌ఎస్‌ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌ గౌడ్‌, ఏ హరిబాబు, ఎం రాంగోపి, గుండా ఫణి కుమారి, దొంగరి మంగమ్మ, శంబయ్య, గురవయ్య, సౌజన్య ధనుంజయ, వి నాగేశ్వరరావు, జేఎస్‌డీ సైదులు, దొంతిరెడి పద్మ, ప్రదీప్‌, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ గెల్లి అర్చన రవి దంపతులు కూడా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

నారాయణపురంలో..

చిలుకూరు: చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : చింతలపాలెంలో ముత్యాలమ్మ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు బోనాలలతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



లకారంలో పూజలు చేస్తున్న బొల్లం మల్లయ్య యాదవ్‌

అనంతగిరి: మండల పరిదిలోని లకారం,గోండ్రియాల గ్రామాలలో ముత్యాలమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు చెల్లించారు. లకారం గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి, కోదాడ మార్కెట్‌ కమిటీ మాజీ చైర్‌పర్సన్‌ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, నాయకులు ప్రమొద్‌రెడ్డి, అప్పిరెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో గోండ్రియాల సర్పంచ్‌ నెల్లూరి లీలావతి బాబురావు, దేవాలయ కమిటీ చైర్మన్‌ గంగూరి శ్రీనివాసరావు, లకారం సర్పంచ్‌ కూరపాటి భూపతి పాల్గొన్నారు.